హైదరాబాద్ వార్త

ఆరోగ్య శిబిరాలను తప్పక వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

వైద్యపరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: జర్నలిస్టులు ఆరోగ్య శిబిరాలను తప్పక సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి జర్నలిస్టులకు బల్కంపేట నేచర్ క్యూర్ ఆసుపత్రిలో సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డితో కలసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఆరోగ్య శిబిరం మాత్రమే కాదు, సమాజంలో అలాగే ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు చేస్తున్న అమూల్యమైన సేవలకు గుర్తింపుగా నిలుస్తోందన్నారు. జిల్లా స్థాయిలో మీడియా అకాడమీ ద్వారా 94 మంది జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించడం తో పాటు17 మందికి అనారోగ్య , శారీరక వైకల్యం సందర్భాల్లో రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అలాగే మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల రూ. 3వేల పెన్షన్ అందచేయడంతో పాటు మరణించిన జర్నలిస్టుల పిల్లలకు ఎల్‌కేజీ నుండి పదో తరగతి వరకు నెలకు వెయ్యి చొప్పున ట్యూషన్ ఫీజులు అందించనున్నామని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకం కింద 2022 సంవత్సరం నుండి 2026 వరకు 5,266 ఆరోగ్య కార్డులు జారీ చేయడంతో 1,922 కుటుంబాలకు వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. అలాగే 1,230 మంది జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు వినియోగించుకుంటున్నారన్నారు. అలాగే తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా జర్నలిస్టులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం పలు వైద్య విభాగాలను సందర్శించి కలెక్టర్ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ హెల్త్ క్యాంపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాను కిరణ్, తాసిల్దార్లు డి రత్నం, ప్రేమ్ కుమార్, నేచర్ క్యూర్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ శ్యామల, డి ఎం ఓ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టాలెక్కిన టేకోవర్ ప్రక్రియ

-మే 1 నుంచి ప్రభుత్వ సంస్థగా మెట్రోరైల్

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: నగరంలో ప్రయాణికులకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో విశిష్ట సేవలు అందిస్తున్న మెట్రోరైల్ ఇక తెలంగాణ ప్రభుత్వ పరం కానుంది. తొలి దశలో నిర్మాణం జరుపుకున్న మెట్రో ప్రభుత్వ సంస్థగా వచ్చేనెల 1 నుంచి మారనుంది. ఆరోజు నుంచే మెట్రో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడువనుంది. ఈనెల 30లోగా ఎల్అండ్‌టీ నుంచి మెట్రోను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోనుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్‌రంజన్ జీవో 127ను కూడా ఇప్పటికే విడుదల చేశారు. మెట్రో రైల్ కొనుగోలు కోసం రూ. 15వేల కోట్లు విలువను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మెట్రోరైల్ 2012లో హైదరాబాద్ నగరంలో మొదటి దశగా ఎల్బీనగర్ నుంచి మీయాపూర్, నాగోల్ నుంచి రాయదుర్గం, ఎంజీబీఎస్ నుంచి జేబీఎస్ రూట్లలో నిర్మాణ పనులు చేపట్టింది. మొత్త 69.2 కిలోమీటర్ల మేరకు పూర్తి చేశారు. మెట్రో మొదటి దశను రూ. 15వేల కోట్ల వ్యయంతో ప్రభుత్వం ఎల్అండ్‌టీ, ఎంఆర్‌హెచ్ఎల్ నుంచి స్వాధీనం చేసుకోనుంది. రూ. 13వేల కోట్ల రుణాలు, రూ. 2వేల కోట్ల ఈక్విటీ కలిపి రూ. 15వేల కోట్లు ప్రభుత్వం ఈనెల 30న టేకోవర్ చేసుకోబోతోంది. రూ. 15వేల కోట్లలో ఇందులో 13వేల 615కోట్లు రుణం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఇందుకు సంబంధించిన ఒప్పందానికి డాక్యూమెంట్‌కు కూడా ఆమోదం లభించింది. గతంలో ప్రభుత్వం ద్వారా రూ. 9వందల కోట్లు ఎల్అండ్‌టీకి వడ్డీలేని రుణం అందింది. అప్పటి రుణానికి ఇప్పటి నికర విలువ దాదాపు 367కోట్లు. వీటిని ప్రభుత్వం మెట్రో టేకోవర్ సమయంలో ఈ సొమ్మును మినహాయించుకోవాలని నిర్ణయించింది. దీంతో పాటు జీహెచ్ఎంసీకి ప్రకటనలకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను 75.15కోట్లు, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖకు చెల్లించాల్సిన రూ. 125.95 కోట్లు, లేబర్ సెస్‌కింద కట్టాల్సిన 163.74కోట్లు టీజీ ఎస్పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు రూ. 15.38కోట్లు ఎల్అండ్‌టీ నుంచి నష్టపరిహారం బాండ్ తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అంతే కాకుండా మెట్రోలో పని చేస్తున్న 115మంది ఉద్యోగులను మరో సంవత్సరం పాటు కొనసాగించాలని జీవోలో పేర్కొన్నారు. (ఐఆర్ఎఫ్‌సీ) ఇచ్చే రుణాన్ని (13.615 కోట్లు) 20 సంవత్సరాల కాలంలో చెల్లించే విధంగా మెట్రోరైల్ అంగీకారం కుదిరింది. దీంతో పాటు ప్రభుత్వం పూచికత్తు కూడా ఉంటుంది.

ఈక్విటీ వాటాల...

హైదరాబాద్ మెట్రోరైల్‌ను స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం వెచ్చించాల్సిన 13వేల 615కోట్లు రుణం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) ఇవ్వడానికి ముందుకు వచ్చింది. మరోవైపు ఈక్విటీ వాటా కొనుగోలు కోసం చెల్లించాల్సిన రూ. 1వెయ్యి 385కోట్లు హెచ్ఎండీఏ ద్వారా సమకూర్చుకోవాలని గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియలు పూర్తయితే మెట్రోరైల్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. హైదరాబాద్ నగరానికి మణిహారం లాంటి మెట్రోరైల్ పై ప్రభుత్వానికి పూర్తి అధికారం లభిస్తుంది. గతంలో నిర్ణయించినట్లుగా మెట్రోరైల్ రెండోదశ విస్తరణ ప్రక్రియ కూడా త్వరలోనే గాడిలో పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం అవసరమైన నిధుల సేకరణ లాంటి నిర్ణయాలు కూడా తీసుకోవడంలో వేగం పుంజుకుంటాయని అభిప్రాయపడుతున్నారు. అయితే మెట్రోరైల్ ప్రభుత్వ పరంకానున్న కారణంగా నగరవాసులు మెరుగైన రవాణ సౌకర్యం లభిస్తుందని ప్రయాణికులు కూడా ఎదురు చూస్తున్నారు.

జనగణన బాధ్యతయుతంగా చేపట్టాలి

-కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి

జనగణన శిక్షణ ముగించుకున్న సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లతో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త జనగణన ప్రక్రియలో సమాచార సేకరణను ఖచ్చితంగా, బాధ్యతాయుతంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎంఎంసీ ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు మూడవ రోజు భారత జనగణన శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు.ఈనెల 26 నుంచి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం కొన సాగుతుందన్నారు.. జనగణన ప్రక్రియలో సమాచార సేకరణను ఖచ్చితంగా, బాధ్యతాయుతంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమన్నారు. డేటా సేకరణ విధానం, సర్వే నిర్వహణ పద్ధతులు, ఫీల్డ్ స్థాయిలో నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎంఎంసీ పరిధిలో జనగణన కార్యక్రమాన్ని లోపాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలు,పరిజ్ఞానం సిబ్బందికి అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కమిషనర్ తెలిపారు.

ఎంఎంసి పరిధిలో మలేరియాపై అవగాహన కార్యక్రమాలు

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) పరిధిలో శనివారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. మలేరియా నిర్మూలన, దోమల నియంత్రణపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని పలు సర్కిళ్లలో అధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు పాల్గొని అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో మలేరియా వ్యాప్తి కారణాలు, నివారణ చర్యలు, దోమల ఉత్పత్తి నివారణపై విస్తృత ప్రచారం నిర్వహించారు. దోమల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం, టైర్లు, కూలర్లు, వాటర్ ట్యాంకులు, పూల కుండీలు వంటి ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ట్రిపుల్ఐటీ- ఖాజాగూడ జంక్షన్ల ఫ్లైఓవర్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

-అధికారులకు సిఎంసి కమిషనర్ సృజన ఆదేశం

అధికారులతో మాట్లాడుతున్న సిఎంసి కమిషనర్ జి.సృజన

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: ఖాజాగూడ జంక్షన్లలో ఐఐటి ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని సిఎంసి కమిషనర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం ఐఐటి జంక్షన్ ఖాజాగూడ జంక్షన్లలో నిర్మాణంలో ఉన్న ఐఐటి ఫ్లైఓవర్ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. నగరంలోని కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిని ఆమె సమీక్షించారు. పనుల ప్రస్తుత స్థితిగతులను అంచనా వేస్తూ, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వర్షాకాలం ముందే పునాది పనులు చేపట్టాలని నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్ట్ అమలును నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా చూడాలన్నారు. ఈజంక్షన్ల ఫ్లైఓవర్లను మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా విధించారు. ప్రతి పనిని అంశాల వారీగా సమీక్షిస్తూ, లక్ష్యానికి అనుగుణంగాపురోగతి సాధించేలా ఫీల్డ్ ఇంజనీర్లు మైక్రోలెవల్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టి వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, కనెక్టివిటీని పెంచడానికి, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ ఫ్లైఓవర్లు ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. పనులు సకాలంలో పూర్తి చేస్తూనే, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

జంతువుల ఆరోగ్య సంరక్షణలో వెటర్నరీ వైద్యుల పాత్ర కీలకం

అత్తాపూర్ ఏప్రిల్25,ప్రభాతవార్త : పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో వెటర్నరి వైద్యులు ఎల్లప్పుడు కృషి చేస్తారని యూనివర్సిటీ డీన్ డా. ఎం. ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి శనివారం జరుపుకునే ప్రపంచ వెటర్నరీ దినోత్సవాన్ని రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ డీన్ డా. ఎం. ఉదయ్ కుమార్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. కె. సతీష్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ డా. ఆర్. ఎం. వి. ప్రసాద్ , కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డా. సుజాతా సింగ్ , కళాశాల ప్రొఫెసర్లు హాజరైయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సంవత్సరం థీమ్ వెటరినారియన్స్ గారడియన్స్ ఆఫ్ ఫుడ్ అండ్ హెల్త్‌గా నిర్ణయించారు. ఈ థీమ్ ద్వారా ఆహార భద్రత, ప్రజారోగ్యం మరియు జంతు ఆరోగ్య పరిరక్షణలో వీరి పాత్రను ప్రతిపాదించారు.అనంతరం డా. ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వెటర్నరీ వైద్యుల ప్రాముఖ్యతను వివరించారు. జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటం ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడంలో మరియు మనుషుల ఆరోగ్యాన్ని రక్షించడంలో వెటర్నరీ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ వన్ హెల్త్" అనేది మనుషుల ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం మరియు పర్యావరణ ఆరోగ్యం పరస్పరంగా అనుసంధానమై ఉన్నాయని తెలియజేసే సమగ్ర దృక్పథం. మన ఆరోగ్యం జంతువుల ఆరోగ్యంతో మరియు మన చుట్టూ ఉన్న పర్యావరణంతో బలంగా ముడిపడి ఉంటుంది.ఆహారం మరియు ఆరోగ్యానికి సంరక్షకులు వెటర్నరీ వైద్యులు" అనే థీమ్ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. వెటర్నరీ వైద్యులు కేవలం జంతువులకు చికిత్స చేయడమే కాకుండా, సమాజ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారు. వెటర్నరీ వ్యవస్థను గారడియన్స్ ఆఫ్ ద గెలాక్స్‌గా అభివర్ణించారు.అసోసియేట్ డీన్ డా. ఆర్.ఎం. వి. ప్రసాద్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధులు వ్యాపించే సందర్భాల్లో పశువైద్య నిపుణులు ప్రజా ఆరోగ్య రక్షణకు కీలక పాత్ర పోషిస్తూ ముందుండి పనిచేస్తున్నారని, అలాగే ఆహార ప్రాసెసింగ్ యూనిట్లుగా హెచ్ఎసిసిపి క్షత్రస్థాయిలో పర్యవేక్షించి, ఆహార భద్రతను సమర్థవంతంగా నిర్ధారిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించారు. పి.వి నర్సింహారావు మెమోరియల్ చారిటిబుల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరానికి ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చారు.కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమాలు విజయవంతం చేశారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

వెండి వ్యాపారులను మోసం చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఇతర అధికారులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహంకాళి పోలీసులు ఒక భారీ చీటింగ్ కేసును ఛేదించి, వెండి వ్యాపారులను నకిలీ వెండితో మోసం చేస్తున్న ఐదుగురు సభ్యుల అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని అవులమందకు చెందిన శ్రీ హీరాలాల్ వర్మ గత 10 ఏళ్లుగా మహంకాళి స్ట్రీట్‌లో శ్రీ జగదంబ ఇండస్ట్రీస్ పేరుతో సిల్వర్ రిఫైనరీ వ్యాపారం నిర్వహిస్తున్నారు. గతనెల 25న సాయంత్రం 4:30 గంటలకు, ఆయన రెగ్యులర్ కస్టమర్ అయిన రాజేష్ మరో వ్యక్తితో కలిసి షాపుకు వచ్చారు. వారు సుమారు 10 కిలోల బరువున్న మూడు వెండి కడ్డీలను (సుమారు 60 పైగా స్వచ్ఛత కలిగినవిగా) తెచ్చారు. దానికి సంబంధించి "దుర్గా బులియన్ రిఫైనరీ" ఇచ్చిన ప్యూరిటీ సర్టిఫికేట్‌ను కూడా చూపారు. గతంలో రాజేష్ పలుమార్లు లావాదేవీలు జరిపి ఉండటంతో, ఫిర్యాదుదారుడు వారిని నమ్మి, ఆ మెటీరియల్‌ను పరీక్షించకుండానే దానికి బదులుగా రూ. 15 లక్షల విలువైన 6,350 గ్రాముల స్వచ్ఛమైన వెండి కడ్డీలను వారికి అప్పగించారు. వారు వెళ్లిన తర్వాత ఆ మెటీరియల్‌ను పరీక్షించగా, అందులో ఏమాత్రం వెండి (0వెండి) లేదని తేలింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే ముఠా మహంకాళి, మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహాలో మోసాలకు పాల్పడి, సుమారు 12.5 కిలోల వెండిని కాజేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ముఠాలోని ఎ1 నుండి ఎ3 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన బంధువులు. ఎ4ఎమరియు ఎ5 వీరి స్నేహితులు. వీరు మొదట వ్యాపారుల నమ్మకాన్ని చూరగొనడానికి ఒకటి రెండు సార్లు నిజమైన వెండిని (60 స్వచ్ఛతతో) ఇచ్చి మార్పిడి చేసుకుంటారు. నమ్మకం కుదిరిన తర్వాత, మూడవసారి ఏమాత్రం వెండి లేని (0ప్యూరిటీ) కడ్డీలను తెస్తారు. వీటికి నకిలీ ప్యూరిటీ సర్టిఫికేట్లు సృష్టించి, వ్యాపారుల నుండి అసలైన వెండిని తీసుకుని పరారవుతారు. ఇదే విధంగా వీరు మధ్యప్రదేశ్, ఒడిశా, ఢిల్లీ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా మోసాలకు పాల్పడ్డారు.నిందితులు మరియు అరెస్ట్ వివరాలు:: ఈ కేసులో పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇందులో ప్రధాన నిందితుడు ఉత్తరప్రదేశ్ ఆగ్రాకు చెందిన (59) ఏళ్ల ఆర్ఎంపీ డాక్టర్ హృదయేష్ కుమార్ (ఎ1) కాగా, మిగిలిన వారు ఆగ్రాకు చెందిన రిటైర్డ్ వాటర్ వర్క్స్ ఉద్యోగి సుశీల్ కుమార్ వర్మ (ఎ2), ఆటో డ్రైవర్ ప్రిన్స్ లడ్డూ సోని (ఎ3), ఇటావాకు చెందిన వ్యాపారి రాజీవ్ జైన్ (ఎ4) మరియు మధ్యప్రదేశ్ అశోక్ నగర్‌కు చెందిన సోను కుష్వాహా (ఎ5). వీరిని ఆగ్రా మరియు మధ్యప్రదేశ్‌లలో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై తరలించారు. నిందితు ల నుండి మొత్తం 8.4 కిలోల వెండి, రూ. 1.5 లక్షల నగదు మరియుఏనాలుగు మొబైల్ ఫోన్లను (రెడ్‌మీ, నోకియా, ఇన్ఫినిక్స్, శామ్సంగ్) స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా మహంకాళి, మార్కెట్ పీఎస్‌లలో జరిగిన వెండి చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఇందులో మహంకాళి కేసులో 6.2 కిలోలు, మార్కెట్ కేసులో 6 కిలోల వెండిని వీరు కాజేశారు. అంతేకాకుండా, ప్రధాన నిందితుడు హృదయేష్ కుమార్ (ఎ1) పై గతంలో మధ్యపదేశ్‌లోని అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో మోసం కేసు నమోదై ఉంది.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన అడిషనల్ డీసీపీ (సికింద్రాబాద్ జోన్) జె. నరసయ్య, ఏసీపీ (మహంకాళి) శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రంగారెడ్డి, డీఎస్ఐ ప్రసాద్ రెడ్డి, క్రైమ్ టీమ్ సిబ్బంది పి.సి లు సంతోష్, రమేష్, శ్రీకాంత్, మహేష్, సాయి కుమార్, శ్రీనివాస్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

ఉప్పల్ చౌరస్తాలో ఆర్టీసి బస్సు స్టాప్ మార్పు

నేటి నుండి నల్లచెరువు కట్ట నుండి రాకపోకలు

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త ఉప్పల్ చౌరస్తాలోని వరంగల్, హనుమకొండ, జనగాం,యాదగిరిగుట్ట బస్సు స్టాప్ మార్పు చేయనున్నారు.తాత్కాలికంగా ఈ బస్‌స్టాప్ నల్ల చెరువు కట్ట సమీపానికి మార్చారు. ఉప్పల్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వరంగల్, హనుమకొండ,జనగాం,యాదగిరిగుట్ట తదితర బస్సుల స్టాప్‌ను తాత్కాలికంగా నల్ల చెరువు కట్ట సమీపానికి మార్చడం జరిగిందని ఎంఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా తెలిపారు. దీంతో వరంగల్ రూట్‌వైపు ప్రయాణించవలసిన ప్రయాణికులందరూ నల్ల చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టాప్ నుండి తమ తమ గమ్యస్థానాలకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఆదివారం ఉదయం నుండి ఉప్పల్ రింగ్ రోడ్‌లోని వరంగల్ వైపు వెళ్లే రహదారిని తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుంది. ఈ కారణంగా ట్రాఫిక్ మళ్లింపులు ఉండే అవకాశమున్నందున, వాహనదారులు ప్రయాణికులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని ప్రయాణించవలసిందిగా సూచించడమైనది. ప్రజల సౌకర్యార్థం,ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా పోలీసు శాఖ సంబంధిత అధికారుల సూచనలను పాటించి సహకరించాలని కోరారు.

మెహెఫిల్ హోటల్ సెల్‌టవర్‌పై అగ్నిప్రమాదం

-అప్రమత్తమైన సిబ్బంది



అత్తాపూర్ ఏప్రిల్ 25,ప్రభాతవార్త : దుర్గానగర్‌లోని మెహెఫిల్ హోటల్‌పైన అగ్నిప్రమాదం సంభవించి దట్టమైన పొగలు అలుముకున్న ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం మెహెఫిల్ హోటల్ భవనంపై ఉన్న సెల్ టవర్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగింది.ఆకస్మాత్తుగా భారీ ఎత్తున మంటలు,దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళన గురైయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేయగా అప్పటికే హోటల్ సిబ్బంది అప్రమత్తమై మంటలను అర్పివేయడంతో ప్రమాదం తప్పింది.

రోడ్లపై ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్

-ఇప్పటివరకు 2337 తాత్కాలిక,శాశ్వత నిర్మాణాలు తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో రోడ్ల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈమేరకు శనివారం 6 జోన్లలో ట్రాఫిక్–లాఅండ్‌ఆర్డర్ పోలీసులతో సమన్వయంతో ఫుట్‌పాత్‌లు, రోడ్ మార్జిన్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ జోన్ – ఆదిబట్ల (డోకంసత్తిరెడ్డి గార్డెన్ నుంచి మన్నేగూడ వరకు)చార్మినార్ జోన్ – సంతోష్ నగర్ (కందికల్ బ్రిడ్జ్ నుంచి చాంద్రినాక జంక్షన్ వరకు)రాజేంద్రనగర్ జోన్ – టిప్పుఖాన్ బ్రిడ్జ్ నుంచి ఓఆర్ఆర్ వరకు, గోల్కొండ జోన్ – బేగంబజార్ ఖైరతాబాద్ జోన్ – ఎస్.ఆర్.నగర్ నుంచి అమీర్‌పేట్ వరకు, సికింద్రాబాద్ జోన్ – తార్నాక, మెట్టుగూడ ప్రాంతాలల్లో ఆక్రమణలు తొలగించారు. ఇందులో శాశ్వత ఆక్రమణలు 440 కాగా తాత్కాలిక ఆక్రమణలు: 456 ఉన్నాయి.ఇప్పటివరకు నిర్వహించిన మూడు ప్రత్యేక డ్రైవ్‌లలో మొత్తం 2337 ఆక్రమణలు తొలగించబడ్డాయి.ప్రతి జోన్‌లో ఒక ముఖ్య రహదారి భాగాన్ని ఎంపిక చేసి, సంబంధిత సర్కిల్ సిబ్బందిని సమన్వయంతో వినియోగిస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.కమిషనర్ ఆర్.వి.కర్ణన్, చీఫ్ సిటీ ప్లానర్ కె.శ్రీనివాస్ జోనల్ కమిషనర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అన్ని సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. నగరంలో ఆక్రమణలు లేని రోడ్లను కల్పించడానికి, ట్రాఫిక్ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి జిహెచ్ఎంసి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీకన్యకా పరమేశ్వరీ రథయాత్ర...



బేగంపేట ఏప్రిల్ 25,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ ఆవుల మందలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో వాసవి జయంతిని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా శనివారం ఉదయం హోమం నిర్వహించారు.సాయంకాలం వివిధ రకాలైన పుష్పాలు,రంగురంగుల విద్యుద్దీపాల కాంతుల నడుమ బగ్గీపై శైవ క్షేత్ర పీఠాధిపతులు శివస్వామి,ద్విజతత్వ శ్రీపీఠాధిపతి నారాయణ స్వామీజీ ఆశీనులు కాగా రథంపై వాస వీ అమ్మ వారి ఉత్సవ మూర్తిని ఉంచి రథయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు.వాసవి మాత జన్మస్థలమైన పెనుగొండలో 11రోజుల పాటు పూజించిన నాణేలను స్వామీజీలు భక్తులకు పంచిపెట్టారు.రథయాత్ర ఉత్సవ కమిటీ ఛైర్మన్ నార్ల దీపక్ నేతృత్వంలో సాయంత్రం దేవాలయం నుంచి కేరళ బ్యాండ్,పూణే బ్యాండ్‌లతో ఎర్ర రంగుల చీరెలు ధరించిన మహిళలు 102కలశాలు,102దీపాలను చేతబూని రథోత్సవంలో పాల్గొన్నారు.102మంది మహిళలు కోలాటం ఆడుతూ రథయాత్ర ను సికింద్రాబాద్ పుర వీధులలో ఊరేగించారు.రథయాత్రం శ్రీలక్ష్మీనారాయణ దేవాలయం,జనరల్ బజార్,మహంకాళీ స్ట్రీట్, సుభాష్ రోడ్డు,బాటా చౌరస్తా,రాష్ట్రపతి రోడ్డు,ప్యాట్నీ చౌరస్తా ,మంజూ థియేటర్,సోమసుందరం వీధిగుండా తిరిగి ఆలయానికి చేరుకుంది.ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అమర వాది లక్ష్మీనారాయణ,మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక,దేవాలయ కమిటీ అధ్యక్షుడు చందా బాలేందర్,ప్రధాన కార్యదర్శి తమ్మి వెంకటేష్,కోశాధికారి మనుసాని శరత్‌కుమార్,పాలూరి రమేష్,వినోభా,మాశెట్టి శ్రీనివాస్,పూర్ణచందర్,బచ్చు మహేష్ సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ,ఆర్యవైశ్య మహిళా సంఘం,వైశ్యయూత్,తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ కోసం తమ పార్టీ ముందుంటుంది

మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న నరాల సత్యనారాయణ

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: రాష్ట్రంలోని మూడున్నర కోట్ల మంది ప్రజల రక్షణ కోసం తెలంగాణ రక్షణ సమితి (టిఆర్ఎస్-డి) అండగా నిలబడుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు. తమ పార్టీ మాటలు చెప్పి పబ్బం గడుపుకోదని, ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేస్తుందని, అధికారంలోకి రాబోయే తమ పార్టీయేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వందలాది మంది కార్యకర్తల సమక్షంలో పార్టీ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమ జోడెద్దులు లెక్కతో ముందుకు సాగుతుందన్నారు. రైతు, ఆరోగ్యన యువ రక్షణతోపాటు, ఉచిత విద్యా, మహిళా సంక్షేమం, జయశంకర్ ట్యాంటీన్‌లు, తెలంగాణ సబ్బండ వర్గాలకు అమలు చేస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ కెసిఆర్ మాయ మాటలతో ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామని, అన్ని నియోజకవర్గాలకు కమిటీలను వేసి తమ మ్యానిఫెస్టోను ప్రచారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శంకర్‌గౌడ్, ఆనంద్‌బాబు, నర్సింగ్, స్వరూప, సురేఖ, మారుతి, భాగ్యలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణను పరామర్శించిన బండారు దత్తాత్రేయ

జలసాధన సమితి సంస్థ వ్యవస్థాపకులు గొర్రెల కాపరుల దాడిలో దాడికి గురైన సత్యనారాయణను పరామర్శిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రానికి చెందిన నీటి హక్కుల కార్యకర్త జలసాధన సమితి(జేఎస్ఎస్) సంస్థ వ్యవస్థాపకులు ఇటీవల గొర్రెల కాపరుల దాడికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం సత్యనారాయణను ఆస్పత్రిలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, లయన్ డాక్టర్ చేకూరి హనుమంతు నాయుడు పరామర్శించారు. దూశర్ల సత్యనారాయణ ఎలిమినేటి మాదవరెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తెలంగాణలోని నల్గొండ జిల్లాకు తాగు నీటిని, సాగు నీటిని సరఫరా చేయడం కోసం దశాబ్దాల నుంచి పోరాడుతున్నాడు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇవ్వడంలో ఎంతో కృషి చేసిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో అతనికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన త్వరగా కోలుకోవాలని వైద్య సదుపాయాలు కల్పించాలంటూ నిమ్స్ డైరెక్టర్ బీరప్పను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, అపర్ణ, డాక్టర్ లక్ష్మి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

త్రైతశకం తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

త్రైతశకం తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

చిక్కడపల్లి ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) : ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర త్రైతశకం తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. శనివారం ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్‌లో జరిగిన ఖినేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ జాతీయ కార్యవర్గ సమావేశంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, కొన్నే వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన సభలో బీర్ల ఐలయ్య ప్రసంగిస్తూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ కాలసూచికలో భగవద్గీత వచనాలను సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో పొందుపరిచారన్నారు. దేవాలయ సంప్రదాయాల్లోని ఆత్మజ్ఞానం, తెలుగు పండుగలు , నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారాంశం వంటి అనేక అంశాలను ఇందులో వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అమృత ఆర్ట్స్ కూచిపూడి నృత్యాంజలి

రవీంద్రభారతి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

కూచిపూడి నృత్యాంజలిలో ప్రదర్శనలో పాల్గొన్న పలువురు కళాకారులతో శేషుకుమార్ తదితరులు

ప్రముఖ సాంస్కృతిక సంస్థ అమృత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యం లో బొగ్గులకుంట తి లక్‌రోడ్‌లోని తెలంగా ణ సారస్వత పరిష త్తు డా. దేవులపల్లి రామానుజరావు కళా వేదికలో సంస్థ వార్షికో త్సవాన్ని పురస్కరించుకొని సంస్థ విద్యార్థుల కూచిపూడి నృత్యాంజలి హాజరైన అశేష ప్రేక్షకులకు నేత్రపర్వం కావించింది. రెండువందల మందికిపైగా సంస్థ విద్యార్థుల కూచి పూడి నృత్యాంజలిలో ప్రముఖంగా మూషిక వాహన గజానన, శంకర శ్రీగిరి భావనలో, స్వాగతం కృష్ణ, శివశివ భవభవ తదితర పలుఅంశాలతో కళాకారుల ప్రదర్శనలు మంత్రముగ్ధులను చేశా యి. ఈవెంట్ కోఆర్డినేటర్ సిహెచ్.శేషుకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నృత్యకళాకారులతోపాటు పెద్దయె త్తున తల్లి దండ్రులు, ప్రేక్షకులు పాల్గొన్ని తన్మయతను పొందా రు. చివరిగా కూచిపూడి నృత్యాంజలిలో ప్రదర్శనలిచ్చిన విద్యా ర్థులకు జ్ఞాపికలతో శుభాశీస్సు లందజేశారు.

జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

చిక్కడపల్లి ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :

దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ రెండ్రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత, హక్కుల సాధనపై కీలక తీర్మానాలు చేశారు. మొదటి రోజు సభకు ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి హాజరైన రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ ,తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ,సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రా పార్టీనిధులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులాలు హనుమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆయూబ్, డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు వివేక్, సామాజిక వేత్త కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత తెలంగాణ కోసం అవగాహన ర్యాలీ

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: మానవ జీవితాన్ని హరించే మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం నగరంలో వందలాది మంది ప్రజలు 'మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ' నిర్వహించారు. జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్‌సిసి, పోలీసులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, జడ్జిలు, క్రీడాకారులు, మహిళలు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్లకార్డులు చేబూని మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీ నక్లెస్‌రోడ్‌లోని మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు విగ్రహం నుంచి ప్రారంభమై సచివాలయం ఎదురుగా ఉన్న లుంబిని పార్కు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో కలిగియుండాలని విజ్ఞప్తి చేశారు. మానవ ప్రాణాలను, కుటుంబాలను హరించే మాదకద్రవ్యాల అంతం కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకుని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని, అయినప్పటికి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయం సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డా.సుక్కా డానియేల్, ఇండియా ఇన్‌చార్జి, రాష్ట్ర అధ్యక్షుడు సాగ్గు వేణుమాధవ్, రాష్ట్ర అధ్యక్షుడు బి.సరేందర్, ప్రతినిధులు ఎ.దామోదరగుప్తా, కాసల నాగరాజు, డా.వెంకన్నబాబు, పి.నాగేష్, కె.పి.శ్రీనివాసులు, దిలారి లక్ష్మి, వి.యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పద్య నాటకోత్సవం

రంగస్థల కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర, నాటకరంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో, కల్పన కళా నికేతన్ అధినేత దొంతి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 'పద్య నాటకోత్సవం' అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా ప్రదర్శించిన పౌరాణిక పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని 'శయన దృశ్యంలో శ్రీకృష్ణుడిగా కర్నకోట మహేశ్వర్, దుర్యోధనుడిగా చిల్లీ బాలనాగేశ్వరరావు, అర్జునుడిగా దొంతి జంగయ్య గౌడ్ తమ అభినయంతో మెప్పించారు. కర్ణ రహస్యం లో శ్రీకృష్ణుడిగా పెర్ముల వేదవ్యాస వెంకటేష్, కర్ణుడిగా దొంతి జంగయ్య గౌడ్ అద్భుతమైన పద్య పఠనంతో అలరించారు.కార్యక్రమంలో భాగంగా బేబి మాచా ఆద్య ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ రంగస్థల నటులు, ఐ.ఎన్.టి. సెక్రటరీ డి. నాగేందర్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, రసమయి సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.కె. రాము హాజరై ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా రిటైర్డ్ డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ ఎన్. ఆనందం, అసెంబ్లీ సహాయ కార్యదర్శి బి. వీరారెడ్డి, ప్రముఖ నటులు బ్రహ్మశ్రీ డాక్టర్ జొన్నలగడ్డ జగన్మోహన్ రావు , అయోధ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ నాటకాలకు ఎన్. భాస్కర్ రావు (సంగీతం), బి. పరమేష్ (మేకప్, ఆహార్యం) సహకారం అందించగా, ఎం. రమణాచారి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. చిక్కడపల్లి ప్రాంత వాసులు, నాటక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ప్రదర్శనలను తిలకించారు.

రాష్ట్ర పండుగ వాసవిమాత జయంతి : అవోప అధ్యక్షుడు నమశ్శివాయ

సమావేశంలో పాల్గొన్న సుజాత, శ్రీనివాస్‌గుప్త, దామోదర్‌గుప్తా, నమశివాయ తదితర అతిథులు

నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఆర్య వైశ్యుల సాంస్కృతిక వారసత్వం, భక్తుల భావాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వాసవిమాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ప్రభుత్వానికి ఆర్యవైశ్య అధికారుల మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అవోప, తెలంగాణ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐలో జరిగిన కార్యక్రమంలో అవోప అధ్యక్షుడు ఆర్.నమశివాయ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణం మాత్రమే కాకుండా శ్రీ కన్యకా పరమేశ్వరిదేవి ప్రేరణతో వచ్చిన సంప్రదాయ వారసత్వం, భక్తి విలువలు, సామాజిక సేవకు ప్రభుత్వమిచ్చిన గౌరవంగా నిలుస్తుందన్నారు. చివరిగా నగరంలోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఏప్రిల్ 26 ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి కన్నులపండువగా వాసవిమాత జయంతి ఉత్సవం పెద్దయెత్తున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సభాధ్యక్షతన జరగనున్న ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా కేంద్ర బొగ్గు, గనులశాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత, టిఎస్‌సిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, బిజెపి తెలంగాణ ప్రతినిధి సుధాకర్ గండే, ఉప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవంను కూడా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

అల్లాపూర్ సర్వే నంబర్ 18 ప్రభుత్వ భూమిలో ఆక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదారులు.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 18 ప్రభుత్వ భూమి ఉండగా గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌లు ఆ స్థలాన్ని ఉర్దూ మీడియం స్కూల్ ఏర్పాటు చేసేందుకు అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. తొందర్లోనే అక్కడ ప్రజా అవసరాల కోసం స్థలం కేటాయించి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్కడ కబ్జారాయళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా కొందరు ప్రభుత్వ భూమిలో దర్జాగా బేస్‌మెంట్ నిర్మాణం చేపడుతున్నారు. సర్వే నంబర్ 18 ప్రభుత్వ స్థలం ఉండగా సర్వే నంబర్ 26 అంటూ నకిలీ పత్రాలు సృష్టించి కొందరు ఆ స్థలాన్ని విక్రయించటంతో సదరు నిర్మాణ దారుడు దర్జాగా నిర్మాణం చేపడుతున్నారు. స్థానికుల సమాచరంతో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో సమాచారం ఇవ్వగా తాహాశీల్దార్‌కు, ఆర్‌ఐకి ఆ నిర్మాణాన్ని ఆపివేయాల్సింగా ఆదేశించారు. వెంటనే ఆర్‌ఐ అగస్టీన్ సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదారులను అదుపులోకి తీసుకున్నారు. ఆర్‌ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా కొంత మంది రాత్రికి రాత్రే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణాల వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. అంతేకాకుండా లారీలలో తెస్తున్న వ్యర్థాలను కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేవిధంగా అక్రమంగా వాహనాలను పదుల సంఖ్యల్లో ఆ స్థలాలల్లో నిలపడంతో కొందరు ఆకతాయిలు ఆటోలు, కార్లలో కూర్చొని మత్తు పదార్థాలకు అలవాటు పడి గంజాయి సేవిస్తూ స్థానికంగా ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీటిపై కూడా పోలీసులు హెచ్చరిక నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిల్లలు స్వేచ్ఛగా తమ సృజనాత్మకతను వ్యక్తపరుచుకునే అవకాశం కల్పించాలి : నర్సింగ్ రావు

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: పిల్లలు స్వేచ్ఛగా తమ సృజనాత్మకతను వ్యక్తపరుచుకునేలా అవకాశం కల్పించాలని, అలా చేస్తేనే వారు కళల్లో రాణిస్తారని ప్రముఖ సినీ దర్శకుడు, చిత్రకారుడు బి.నర్సింగ్‌రావు చెప్పారు. బాల ప్రతిభాశాలి రిక్కి తేజ్ రూపొందించిన 'చార్కోల్ స్టోర్సీ' కళా ప్రదర్శనను శనివారం నగరంలోని లమాకాన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించి, ప్రసంగించారు. ముఖ్యంగా పౌరాణిక అంశాలపై రిక్కి తేజ్ చూపిస్తున్న సహజసిద్ధమైన జీవంతో నిండిన చార్కోల్ చిత్రాలు చాలా బాగున్నాయని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ కళలకు పుట్టినిల్లు అని పేర్కొంటూ ఇలాంటి ప్రతిభను ప్రోత్సహించడంలో రాష్ట్రం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ జర నలిస్టు వెంకటేశ్వరరావు, తెలంగాణ టుడే సంపాదికియ కార్టూనిస్టు నర్సిం, గ్రూప్-1 అధికారి సాహితి, ప్రధానోపాధ్యాయులు వేముల సైదులు, రిక్కి తేజ్ తండ్రి కట్టా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: విశాఖపట్నం నుంచి నగరానికి నిషేధిత గంజాయి ద్రావణం(హష్ ఆయిల్) తీసుకొచ్చి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను జూబ్లీహిల్స్ జోన్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్, జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. బండ్లగూడ జాగీర్‌కు చెందిన ప్రధాన నిందితుడు శంకరుల్ల అఖిల్(30) విశాఖపట్నంలోని అరకు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తితో పరిచయం పెంచు కొని హష్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నాడు. ఆ ఆయిల్‌ను నగరానికి తీసుకొచ్చి తన స్నేహితులైన రహమత్‌నగర్‌లో నివసిస్తూ చెఫ్‌గా పనిచేసే పోట్రేల్ సందీప్(25), వెంకట గిరికి చెందిన ప్రైవేటు ఉద్యోగి షేక్ అన్వర్‌ల ద్వారా నగరం లో అవసరమైన వారికి విక్రయిస్తున్నారు. ఇలానే శనివారం జూబ్లీహిల్స్ ప్రాంతంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 5ఎంఎల్ బాటిల్‌తో ఉన్న 45 సీసాలు, విడిగా సుమారు 185 గ్రాముల హష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాటి విలువ రూ. 1,02,500 ఉంటుందన్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలని అడ్డదారుల్లో వెళ్లవద్దని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఉద్యోగాలు, జీవితం కోల్పోతారని కమిషనర్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ సూచించారు. ప్రజలు మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి అనుమానస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే 100కు సమాచారం అందించాలన్నారు. ఆ దాడుల్లో వెస్ట్ జోన్ టా స్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యదేందర్, జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫో ర్స్ ఎస్ఐజి సందీప్‌రెడ్డి,పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ప్రజలకు చేసింది శూన్యం

-నిత్యం ప్రజలతో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం : బండి రమేష్

మీడియా సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో లేని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని, కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ ద్వారా కృషి చేస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడుసార్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందానని సొంత డబ్బా కొట్టుకుంటున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. తన అనుచరుల ద్వారా కబ్జాల చేయిస్తూ, పరోక్షంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ తనతో పాటు కింది స్థాయి నాయకులను ఎదిగేలా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అప్పటి మంత్రి విజయరామారావు ద్వారా కూకట్‌పల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు అయిందని, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కూకట్‌పల్లికి ఏ ప్రాజెక్టు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఆయన హయంలో 100 పడకల ఆసుపత్రి అటకి ఎక్కిందని, ట్రాఫిక్ సమస్యను తీర్చలేకపోయారని విమర్శించారు. ఎమ్మెల్యే తన షాడో ఆత్మ ద్వారా వారి అనుచరులతో సర్వీస్ రోడ్డులో కెపిహెచ్‌బి కాలనీలో, 9వ ఫేజ్‌లలో అక్రమంగా డబ్బాలు వేయించి డబ్బులు వసూలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి చిరు వ్యాపాలను రోడ్లపై నుండి తొలగిస్తే మొసలి కన్నీరు కారుస్తూ వారికి అన్యాయం జరిగిందంటూ మున్సిపల్ కార్యాలయం దగ్గర అధికారుల వద్ద మొరపెట్టుకుంటూ నాటకాలు ఆడడం ఇక్కడి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. బి.ఆర్.ఎస్ హయాంలో ఐడియల్ చెరువు వద్ద ఉన్న డబ్బాలను తొలగిస్తే ఇంతవరకు వారికి ప్రత్యామ్నాయం చూపలేదని అన్నారు. కెపిహెచ్‌బి కాలనీలో ఉన్న ఫిష్ మార్కెట్లో బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన దళారులతో వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని మూసాపేట వద్ద 180 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అదేవిధంగా ఇంటర్ నుండి పీజీ కాలేజీ నిర్మాణానికి అలాగే 100 పడకల ఆసుపత్రి కోసం తాము నివేదికలు తయారుచేసి పంపమన్నారు. అలాగే గోపాల్ నగర్‌లో పార్కు కోసం 3500 గజాల స్థలాన్ని హైడ్రా ద్వారా తాము కాపాడినట్లు వెల్లడించారు. దాదాపు 140 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయంలో ఎప్పుడూ ముందుంటుందని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సంక్షేమ పథకాలు : ఎంపి, ఎమ్మెల్యే

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పంపిణి చేస్తున్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

చిక్కడపల్లి ఏప్రిల్ 25, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి లోని హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అర్హులైన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పంపిణీ చేశారు.అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. ఈ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగిస్తూ ప్రజలను ఆదుకుంటుందన్నారు. కులమతాలకు అతీతంగా, అర్హతే ప్రాతిపదికన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ముషీరాబాద్ మండలంలో 328 మందికి, హిమాయత్‌నగర్ మండలంలో 65 మందికి చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, హిమాయత్‌నగర్ తాసిల్దార్ సంధ్యారాణి పాల్గొన్నారు.

చలివేంద్రాల నిర్వహణలో పరిశుభ్రత తప్పనిసరి: రాకేష్

చలివేంద్రం వద్ద పరిశుభ్రతను పరిశీలిస్తున్న రాకేష్

జీడిమెట్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసే చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని, వాటి నిర్వహణలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని టిఆర్ఎస్ నాయకుడు జాలిగం రాకేష్ సూచించారు. శనివారంచింతల్ బస్ స్టాప్ వద్ద జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందించే తాగునీరు స్వచ్ఛంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చలివేంద్రాల వద్ద పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని స్వచ్ఛంద సేవకులకు సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ చలివేంద్రాలను శుభ్రంగా నిర్వహిస్తే, వేసవిలో ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు.

చిరువ్యాపారులను ఇబ్బందులు పెట్టడం న్యాయం కాదు : శంకర్ యాదవ్

బేగంబజార్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: బేగంబజార్ చేపల మార్కెట్ పరిసర ప్రాంతాలల్లో అక్రమంగాఏర్పాటు చేసుకున్న డబ్బాలను జిహెచ్ఎంసి,పోలీసుల సహకారంతో కూల్చివేశారు.శనివారంగోషామహల్ సర్కిల్ 30 టౌన్‌ప్లానింగ్ అధికారులు,పోలీసు సహకారంతో కూల్చి వేతలను మాజీ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ అడ్డుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోపేద,మధ్యతరగతి కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నాయన్నారు. వారికిఎలాంటి ముందస్తు నోటిసులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అకస్మాత్తుగా వచ్చి కూల్చివేయడం ఏంటి అని అధికారులను నిలదీశారు. ముందస్తు నోటిసులు ఇవ్వకుండాకూల్చివేతలు చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.అక్రమ నిర్మాణ భవనాలనుచేపడుతున్న కూల్చివేయకుండా నిరుపేద ప్రజలు డబ్బాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న వారి డబ్బాలను కూల్చివేయడం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.కూల్చివేతలు చేపట్టడం ముందు వారికి ప్రత్యామ్నాయం చూపాల న్నారు.గోషామహల్ ఎసిపి ఎస్.సుదర్శన్‌ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.కాగా పేదలకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరా డుతుందని స్పష్టం చేశారు.తక్షణమే కూల్చివేతలు ఆపివేయాలని,బాధితులకు న్యాయం చేయాలని జిహెచ్ఎంసి కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఉన్నత విద్యా ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానం

బేగంపేట ఏప్రిల్ 25,ప్రభాతవార్త

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు మరో సారి ఉన్నత విద్యా ర్యాంకింగ్స్‌లో దేశంలోనే ప్రథమ స్థానం దక్కించుకుంది.2026.2027 విద్యా సంవత్సరానికి గాను ఉన్నత విద్యా ర్యాంకింగ్ లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిల్చింది.న్యూ ఢిల్లీ లోని ది గ్రాండ్ హోటల్ లో జరిగిన వేడుకలలో కళాశాల ఎఫ్ ఏ సీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అప్పియా చిన్నమ్మ ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.ఆనీ షెరాన్ ఎడ్యుకేషన్ వరల్డ్ అధినేతల చేతుల మీదుగా ప్రిన్సిపాల్ సర్టిఫికెట్,మెమెంటోను అందుకున్నారు.వరుసగా మూడవ సారి ర్యాంక్‌ని దక్కించుకోవడం హర్షణీయమని ,అంకిత భావంతో కృషి చేసే అధ్యాపకులు ,ఇష్టంతో చదివే విద్యార్థులు,నిరంతరం కళాశాల అభివృద్ధికి కృషి చేసే కార్యాలయ సిబ్బంది ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.కె.పద్మావతి నేతృత్వంలో ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ అప్పియా చిన్నమ్మ అన్నారు.

గాంధీనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు రాఘవులు కన్నుమూత

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ రాజకీయ కురువృద్ధుడు గాంధీనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు జల్దారాఘవులు అనారోగ్యంతో కన్నుమూశారు. ఇటీవలే తన 80వజన్మదిన వేడుకలను కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, కుటుంబ సభ్యులమధ్య ఘనంగా జరుపుకున్న ఆయనకు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురికావడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం నాలుగున్నర సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు. 1945లో జన్మించిన జల్దారాఘవులు తన 81వ ఏట తుదిశ్వాస విడిచారు. గాంధీనగర్ పారిశ్రామిక వాడ ఏర్పాటునుండి బస్తీగా ఏర్పాటైన నాటినుండి గాంధీనగర్ సంక్షేమసంఘ అధ్యక్షులుగా సుమారు ఐదు దశాబ్దాలు సంక్షేమసంఘ అధ్యక్షులుగా ఆయన విశేషసేవలు అందించి ప్రజల మన్ననలను పొందారు. కుత్బుల్లాపూర్ గ్రామపంచాయితీ వార్డు సభ్యులుగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి సంక్షేమసంఘ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఐదు దశాబాదులుగా కొనసాగుతూ చనిపోయేవరకు గాంధీనగర్ సంక్షేమానికి నిరంతరం కృషిచేసిన జల్దా రాఘవులు మరణవార్త విన్నవెంటనే గాంధీనగర్‌తోపాటు చుట్టుపక్కల కాలనీలు, బస్తీలవాసులు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పించారు.శాసనసభ్యులు కె.పి. వివేకానంద్, రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్‌లతో పాటు పలువురు ప్రముఖులు వచ్చి వారి కుటుంబసభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

జూబ్లీహిల్స్‌లో ఇనుప రాడ్ల కారణంగా బెంజ్ కారు బోల్తా

జూబ్లీహిల్స్ , ఏప్రిల్ 25, ప్రభాతవార్తః

రోడ్డు పక్కన నిర్మాణం కోసం నిర్లక్ష్యంగా ఉంచిన ఇనుప రాడ్ల కారణంగానే జూబ్లీహిల్స్‌లో బెంజ్ కారు బోల్తా పడినట్లు పోలీసులు గుర్తించారు.జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీకి చెందిన విద్యార్థి సాయి ఆకర్ష్ కళ్యాణం (20) మెర్సిడెస్ బెంజ్ సి300 కారు నడుపుతూ వస్తుండగా, ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించేందుకు ఎడమవైపు మళ్లించాడు. అయితే, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనుల కారణంగా రోడ్డుపక్కన ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా ఇనుప రాడ్లు ఉంచడంతో కారు వాటిని ఢీకొట్టింది.ఈ ఢీకొనడంతో ముందుభాగంలోని టైర్ పేలిపోవడంతో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. అనంతరం కారు సమీపంలోని ఇంటర్నెట్ ఐరన్ పోల్‌ను ఢీకొని బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. అయితే కారు మరియు ఇంటర్నెట్ పోల్ దెబ్బతిన్నాయి. కారు నడుపుతున్న సాయి ఆకర్ష్‌కు నిర్వహించిన బ్రెత్ అనలైజర్ పరీక్షల్లో మద్యం సేవించలేదని తేలింది. రోడ్డు పక్కన నిర్మాణ సామగ్రిని నిర్లక్ష్యంగా వదిలేయడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

హెచ్‌ఎంటి సొసైటీలో యువకుడి ఉరి వేసుకుని ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ హెచ్‌ఎంటిసొసైటీలో నివాసముండే ఓ యువకుడు గుర్తుతెలియని కారణాలతో ఇంట్లో చున్నితో ఎఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఖమ్మం జిల్లా వైరా మండలానికి చెందిన సత్యనారాయణరెడ్డి గతకొంతకాలంగా షాపూర్‌నగర్ హెచ్‌ఎంటి సొసైటీలో నివాసముంటూ ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్న సత్యనారాయణరెడ్డి ప్రైవేట్ ఉద్యోగి. గుర్తుతెలియని కారణాలతో ఇంట్లో ఫ్యాన్‌రాడ్‌కు చున్నీతో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంచూసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు నమోదుచేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు.

హత్యకేసులో నిందితుల అరెస్ట్

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్యకేసులో ఇద్దరు నిందితులను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వివరాలను వెల్లడించారు. ముషీరాబాద్ భోలక్పూర్ ఇందిరానగర్ కు చెందిన నజ్మద్దీన్ ఇలియాస్ జహంగీర్(35), ముషీరాబాద్ జమిస్తాన్పర్కు చెందిన సయ్యద్ ఇలియాస్ (33)లు ఈనెల 23న సాయంత్రం పాత ఆర్థిక గొడవ కారణంగా పద్మారావునగర్లోని కేవీకే వైన్స్ వద్ద మహ్మద్ అలీమ్ (43)ను దారుణంగా పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. నిందితులను శనివారం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. సమావేశంలో డిప్యూటీ డీసీపీ నర్సయ్య, చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి, చిలకలగూడ ఇన్స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రామాలయానికి నాగరాజు దంపతులు విరాళం

ఎమ్మెల్యే మాధవరంకు విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కూకట్‌పల్లిలోని 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి కంచనపల్లి నాగరాజు పల్లవి దంపతులు రూ.1,16,000 విరాళం అందజేశారు. ఈ దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీ హనుమాన్, శ్రీ గరుడ విగ్రహమూర్తుల ప్రతిష్ఠాపన కార్యక్రమం కోసం వారు చెక్కును కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆలయ మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాస్ రావు (తులసి రావు)కి శనివారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాగరాజును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో గరుడ, హనుమాన్ విగ్రహమూర్తుల ప్రతిష్ఠాపన జరగడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అలాగే పాంచాన్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ మహోత్సవంలో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధి, సనాతన ధర్మ పరిరక్షణ కోసం భక్తులు చేస్తున్న సేవలు అభినందనీయమని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాధవరం రాజేశ్వరరావు మర్యాద అశోక్ పాల్గొన్నారు.

మధ్యాహ్నం వరకు మండుటెండలు, సాయంత్రం చినుకులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):

ఖైరతాబాద్ నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో వాతావరణం గత కొద్ది రోజులుగా విపరీతంగా మారుతోంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మండుటెండలు తీవ్రంగా ఉండగా, సాయంత్రం వేళల్లో అకస్మాత్తుగా వర్షం చినుకులు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.వాతావరణంలో జరుగుతున్న ఈ మార్పుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేడి తీవ్రతతో బయటకు వెళ్లడం కష్టంగా మారుతుండగా, సాయంత్రం సమయంలో వచ్చే చినుకులు కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. అయితే ఈ మార్పులు ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పెద్దల అభిప్రాయం ప్రకారం, కాలానుగుణ మార్పులు, వాతావరణ అస్థిరత కారణంగా ఈ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు, వచ్చే నెలలో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచిస్తున్నది. దీంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

అటిజం అవగాహన కార్యక్రమం..

ఆటిజంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

సిమ్ఫాన్స్ టీమ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ అండ్ సైకాలజీ క్లినిక్ (హైటెన్షన్ లేన్ రోడ్ నిజాంపేట్)వారు జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ వద్ద శనివారం ఆటిజం అవగాహన కమ్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏప్రిల్ 2వ తేదీ ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగాఏప్రిల్ నెలను ఆటిజం అవగాహన మంత్‌గా నిర్వహిస్తారు.సిమ్ఫాన్స్ టీమ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఆటిజం, ఏడీహెచ్‌డీ, డెవలప్మెంటల్ డిలే లర్నింగ్ సమస్యలు ఉన్న పిల్లల కోసం బిహేవియర్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, రెమిడియల్ ట్రైనింగ్ (స్పెషల్ ఎడ్యుకేషన్), గ్రూప్ థెరపీ వంటి సేవలు తల్లి తండ్రులకు, టీచర్స్‌కి అవగాహన కార్యక్రమాలు అందిస్తున్నారు.సమాజంలో ఆటిజంపై అవగాహన పెంపొందించడం, ఆటిజం పిల్లలను అర్థం చేసుకోవడం, అంగీకరించడం, ఇందులో పిల్లలకు ఇతరులతో కలవడం, మాట్లాడడం, తమ భావాలు చెప్పడం, ఒకే పనిని మళ్లీ మళ్లీ చేయడం వంటి ఇబ్బందులు ఉంటాయన్నారు. దీనివల్ల రోజువారీ పనులు, చదువు, సమాజంలో ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవడంలో కష్టాలు ఎదురవుతాయని చెప్పారు. వారికి సమాజం నుండి అవసరమైన సహకారం అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, మన యొక్క సామాజిక బాధ్యతగా గుర్తు చేయడం జరుగుతుందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ వారు కూడా భాగస్వామ్యమై తమ మద్దతు సిమ్ఫాన్స్ టీమ్‌కి అందించారు.

విద్యార్థి దశలోనే కేరీర్‌ను ఎంచుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



మారేడ్‌పల్లిలో కేరీర్ గైడెన్స్ సెమినార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

10, ఇంటర్ విద్యార్థులు తమ భవిష్యత్తు అవకాశాలను ఎంచుకొని ఐఎఎస్,ఐపిఎస్ వంటి ఉన్నత చదువులు ఎంచుకునే దిశలో ఇప్పటి నుంచే నిర్ణయం తీసకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత సి.బద్రి నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ హాల్‌లో నిర్వహించిన కేరీర్,గైడెన్స్ సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి తమ లక్ష్యలను ఉంచుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే మెడికల్, సిఏ,న్యాయ స్థానం, ఐఎఎస్,ఐపిఎస్,ఇంజనీరింగ్, ఆర్మీలో కల్నన్ వంటి విభాగాలలో పనిచేసేందుకు ఉన్నత పదవులు సాధించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ సెమినార్‌లో లెఫ్టినెంట్ కల్నన్,అంకూర్,ఇంజనీరింగ్ నిపుణులు సాయిపవన్, హై కోర్టు న్యాయవాధి విప్లవ్ సింహారెడ్డి, ఎస్.ఎస్.రావ్‌లు పాల్గొని విద్యార్థులకు తమ తమ అభిప్రాయాలను తెలిపారు.

కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికులకు కుటుంబ గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని

భవన నిర్మాణ కార్మికులు తమ కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న గుర్తింపు కార్డులను తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బన్సీలాల్ పేట్‌కు చెందిన కార్మిక నాయకుడు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో 45 మంది భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ బోర్డు ద్వారా మంజూరైన సభ్యత్వ గుర్తింపు కార్డులను శనివారం మారేడ్‌పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్,మోహన్, సాయి,రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కాంగ్రెస్ పాలనకు నిదర్శనం

-ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, చిత్రంలో మొగుళ్ల రాజిరెడ్డి, చంద్రశేఖర్, జక్కుల మల్లేష్ గౌడ్ ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కాంగ్రెస్ ప్రజల పాలనకు నిదర్శనమని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎంపీ జి. సంజీవరెడ్డి అన్నారు. మొత్తం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా అంగీకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ ఉప సంఘానికి ముఖ్యంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, సమ్మె విరమింపజేయడంలో ఐఎన్‌టియుసి కీలక పాత్ర పోషించిందని తెలిపారు.డిడి కాలనీలోని అయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్ర శేఖర్, ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిశాల అబ్రహంలతోకలసి సంజీవ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ సమస్యల పరిస్కారం కోసం ఆర్టీసీ కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేశారని, డిమాండ్ల పరిష్కారానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవ తీసుకోకపోగా అవమానకరంగా మాట్లాడిందని, ఆ సమ్మె కాలంలో 34 మంది కార్మికులు చనిపోయారని గుర్తు చేసారు. నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 3 రోజుల సమ్మె లోపే ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరిపి మొత్తం 32 డిమాండ్ లను అంగీకరించి సమ్మెను విరమింపజేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టాల్లో ఉన్నఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ 11 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించడం అభినందనీయమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై త్వరలోనే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి జూన్ 2న ప్రకటన చేస్తామని హామి ఇవ్వడం, వేతనాలు, పని పరిస్థితులపై చర్చలు జరపడానికి, ఫిర్యాదులను పరిష్కరించుకోవడానికి కార్మికుల గొంతుగా ఉండే ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయని అన్నారు. సమ్మెలో భాగంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి డ్రైవర్ శంకర్ గౌడ్ మరణించడం బాధాకరమని అయన కుటుంబానికి ప్రభుత్వం పరిహారం త్వరగా ఇప్పించేందుకు ప్రయత్నిస్తామని జి.సంజీవ రెడ్డి చెప్పారు. మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నేతలు

బీఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన పలువురు మైనారిటీ నాయకులు శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, నాయకత్వం తమను ఎంతో ప్రభావితం చేసిందన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో మన్నె గోవర్ధన్ రెడ్డి చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు చూసి, ఆయన నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజలకు సేవ చేయడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలోకి చేరిన మైనారిటీ నాయకులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. పార్టీపై విశ్వాసం ఉంచి చేరడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి వర్గం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మీ అందరి సహకారంతో ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ నాయుడు, మహ్మద్ యూసుఫ్, మృత్యుంజ, రావుల విజయ్, కుమార్ నరసింహ, శంకర్, ఆంజనేయులు, సయ్యద్ అమిత్, హాజీ ముస్తఫా, సయ్యద్ నమిత్, అమీర్ ఖాన్, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

బోయిగూడ-ఛత్రినాక మార్గంలో ఆక్రమణల తొలగింపు

ఛత్రినాక టీ-జెంక్షన్ వద్ద జెసిబి సహాయంతో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : జీహెచ్ఎంసి చార్మినార్ జోన్ పరిధిలోని బోయిగూడ–ఛత్రినాక కూడలి వరకు వెలసిన అక్రమ నిర్మాణాలను, ఫుట్‌పాత్ ఆక్రమణలను బల్దియా అధికారులు శనివారం ఉదయం నేలమట్టం చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య జెసిబి సహాయంతో బోయిగూడ, ఛత్రినాక, ఛత్రినాక వై-జెంక్షన్ వరకు గల సుమారు 20 అక్రమ నిర్మాణాలను, ఆరు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. డిప్యూటీ కమిషనర్ మంగతాయారు, సిటీ ప్లానర్ శ్రీనివాస్, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది కలిసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. కూల్చివేతల స్థానంలో తిరిగి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అసలే ఇరుకు రోడ్డు ఆపై ఆక్రమణలతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వివిధ వర్గాల ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు బల్దియా అధికారులు స్పందించారు. ప్రతి మాసంలో రెండు శనివారాలు ఆక్రమణలను తొలగించాలని మహా కమిషనర్ కర్ణన్ ఆదేశాలతో జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో కూల్చివేతలు కొనసాగాయి. ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ బి.కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రామేశ్వరం సత్యనారాయణను పరామర్శించిన తలసాని

బేగంపేట ఏప్రిల్ 25,ప్రభాతవార్త

రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్టకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రామేశ్వరం సత్యనారాయణ తండ్రి శంకర్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక మృతి చెందారు.ఈ విషయం తెల్సుకున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి శంకర్ పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సత్యనారాయణ ,ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ,సంతాపాన్ని తెలియజేసారు.ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు,కార్యక్తలు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: వేసవి కాలన్నీ దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని,అదే విధంగా పారిశుధ్యం, విద్యుత్, సివరేజ్ వంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు.శనివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమావేశమై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఇంటికి సరిపడు త్రాగునీరు అందే విధంగా చూడాలన్నారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించాలన్నారు. అదే విధంగా పాడైన బోర్‌వెల్స్‌ను మరమ్మత్తు చేయించాలన్నారు. నియోజకవర్గంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వెలగని వీధి దీపాలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు వాటర్ వర్క్స్ ఏఈ శషాంక్‌తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట మల్లేష్‌కు దళిత రత్న అవార్డు

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

అడ్డగుట్ట డివిజన్ వెంకట్ నగర్‌లో నివాసం ఉంటున్న షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు పి.మల్లేష్ సేవలను గుర్తించి ప్రభు త్వం దళిత రత్న అవార్డును అందజేసింది. ఈ సంద ర్భంగా అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన దళిత సంఘాల నేతలు శాలువకప్పి అభినందనలు తెలిపారు. తన సేవలు గుర్తించి ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందజేసి నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

సంజీవరెడ్డి నగర్‌లో అన్నదాన కార్యక్రమం



అన్న వితరణ చేస్తున్న దృశ్యం

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

సంజీవరెడ్డి నగర్‌లోని బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతి నెల చివరి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఈ నెల కూడా ఘనంగా జరిగింది. ముత్యాల కృష్ణ, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాత నెల్లూరు నారాయణ సహకారంతో దాదాపు 500 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎం. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి నెలా నిరంతరంగా అన్నదానం కొనసాగుతున్నందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వనం శ్రీనివాస్, రంగా రణధీర్ గౌడ్, పోతురాజు కుమార్, మహేష్ యాదవ్, మైలారం పాండు, ఎర్రోళ్ల మోహన్, కాంతారావు, ముత్యాల నిఖిల్, నరసింహ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ

ర్యాలీలో స్వామి యాదవ్,డా.శ్రీకాంత్ తదితరులు ..

కార్వాన్,ఏప్రిల్24(ప్రభాతవార్త)

ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ ఎంటోమోలాజి,కార్వాన్,పానిపురా యు.పి.హెచ్.సి ఆరోగ్య శాఖ అధికారులు కలిసి కార్వాన్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి దోమల జీవిత చక్రం,నియంత్రణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.డెంగ్యూ వ్యాధిని నియంత్రించడానికి, పౌరులు ఇంట్లో మరియు చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని డా.శ్రీకాంత్ పిలుపునిచ్చారు.మాజీ కార్పొరేటర్ స్వామి యాదవ్ మాట్లాడుతూ..దోమలు వృద్ధి చెందకుండా దోమ కాటు గురి కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు,మున్సిపల్ సిబంది,సామజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్స్ నర్సింగ్ కాలేజీకు స్టడీ చైర్ల వితరణ



జూబ్లీహిల్స్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) నర్సింగ్ కాలేజ్ విద్యార్థుల సౌకర్యార్థం ఇద్దరు దాతలు ముందుకొచ్చారు. దాదాపు రూ. 6 లక్షల విలువైన 100 స్టడీ చైర్లను ప్రాజెక్ట్ ప్రిషా ఇనిషియేటివ్‌కు చెందిన యశ్విని జొన్నలగడ్డ, రాము దోసపాటి శనివారం అందించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప దాతలను అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసానికి ఈ స్టడీ చైర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, డాక్టర్ శ్రీ భూషణ్ రాజు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ యస్. శైలజ, అసిస్టెంట్ మెడికల్ సూప రింటెండెంట్ సల్మాన్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధులకు దూరంగా ఉండండి

- రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ లలితాదేవి

నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ మలేరియా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిఎంహెచ్‌ఓ డాక్టర్ కే.లలితాదేవి.

నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కే.లలితాదేవి పేర్కొన్నారు. శనివారం నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ మలేరియా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలకు సంబంధించిన కరపత్రంను విడుదల చేశారు. ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లలితాదేవి మాట్లాడుతూ ప్రజలందరూ మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడ నీరు, చెత్త నిలువ ఉంటుందో అక్కడ వ్యాధులను వ్యాపింపచేసే ఈగలు, దోమలు ఉత్పత్తి చెందుతాయన్నారు. ప్రభుత్వం దోమల లార్వాలను నాశనం చేసేందుకు మందులు పిచికారి చేయిస్తుందన్నారు. ప్రజలు తమ ఇళ్లను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు వచ్చిన తరువాత ఇబ్బందులు పడడం కన్నా రాకుండా ముందు జాగ్రత్తలు పాటించడం అలవాటు చేసుకోవాలన్నారు. తాజా ఆహారాలు తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామాలు చేస్తే చాలా వరకు వ్యాధులు మన దరికి రావన్నారు. 2026.లో ఇప్పటి వరకు ఒక్కరికి కూడా మలేరియా రాలేదని, 2025.లో 2, 2025.లో 4.మలేరియా కేసులు వెలుగు చూశాయన్నారు. మలేరియా నిర్మూలన కోసం ఇంటింటి సర్వేలు చేసి, ర్యాపిడ్ దయాగ్న స్టిక్ కిట్లతో పరీక్షలు జరుపుతున్నామన్నారు. అనంతరం టి.బి రోగులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాకేష్, సిఎంసి సర్కిల్ నోడల్ అధికారి డాక్టర్ రవి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వినోద్, డాక్టర్ షబా, డాక్టర్ పూనమ్, ఏంటమాలజీ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

రాజా శివాజీ సినిమా పేరులో ఛత్రపతి చేర్చాలి : చంద్రశేఖర్ చవాన్

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చంద్రశేఖర్ చవాన్ తదితరులు

రాజా శివాజీ సినిమా పేరులో ఛత్రపతి చేర్చాలని శివాజీ మహారాజ్ ఫౌండేషన్ చైర్మెన్ చంద్రశేఖర్ చవాన్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురాతన కాలంలో హైందవ చక్రవర్తిగా పేరొంది ముస్లిం రాజులను గడగడలాడించిన ఛత్రపతి శివాజీ ఔనత్యాన్ని తగ్గించేలా సినిమాకు పేరు పెట్టడం తగదన్నారు. ఛత్రపతి అంటేనే హిందువులకు ఆదర్శనీయుడని అటువంటి చక్రవర్తి పేరుకు తగ్గట్టుగా చిత్రం పేరును మార్చాలన్నారు. ఈ చిత్రం పేరు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని, చిత్ర దర్శక నిర్మాతలు తక్షణమే స్పందించి చిత్రం పేరు మార్చాలన్నారు. చిత్ర నిర్మాతలుగా రితేష్ దేశ్‌ముఖ్ మహారాష్ట్రకు చెందిన వాడైనప్పటికీ ఆయనకు శివాజీ వ్యక్తిత్వంపై అవగాహణ లేదన్నారు. చిత్ర నిర్మాతలు తక్షణమే చిత్రం పేరు మార్చకపోతే దేశవ్యప్తంగా హైందవ సమాజాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చిత్ర నిర్మాతల పై న్యాయ పరమైన చర్యలను ప్రారంభించామని చిత్రం పేరు మార్చకుండా విడుదల చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈసమావేశంలో ప్రముఖ చలన చిత్ర ప్రముఖులు నాగబాల సురేష్‌కుమార్, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ సభ్యులు మదన్ గుప్త, జగన్ మోహన్, జగ్గు యాదవ్, వైభవ్ ఆర్య, అనంత లక్ష్మి పాల్గొన్నారు.

చిట్టిబాబు కుటుంబాన్ని పరామర్శించిన సంజయ్ కుమార్



చిట్టిబాబు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బండి సంజయ్ కుమార్

నిజాంపేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రగతి నగర్‌లో ప్రముఖ సినీ నిర్మాత, కళాకారుడు, రాజకీయ విశ్లేషకుడు చిట్టిబాబు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు పార్థివ దేహానికి నివాళులర్పించి తన సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులతో మాట్లాడిన బండి సంజయ్ కుమార్, చిట్టిబాబుతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ రంగం, సామాజిక రంగంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, సీనియర్ నాయకులు సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, రవి యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఎన్.ఆర్.కె ముదిరాజ్, సురేష్, శరత్ చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర ప్రోటోకాల్ బృందం



బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

దుండిగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ హెచ్ వేణుగోపాల్ రావు, రాష్ట్ర కోఆర్డినేషన్ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరు కిషోర్ రెడ్డి శనివారం గాంధీభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలంగా నిర్మించేందుకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం ప్రోటోకాల్ బృందం ముఖ్య బాధ్యతగా ఉంటుందని అన్నారు.పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలనే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగగా, భవిష్యత్తులో సమిష్టిగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.

ఎస్‌హెచ్‌జిలకు రుణ మంజూరు పత్రాల పంపిణీ

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :



ఎస్‌హెచ్‌జి మహిళలకు రూ.17లక్షల రుణ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డిసి సురేందర్

జీహెచ్ఎంసి చాంద్రాయణగుట్ట, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలకు రుణ మంజూరు చె క్కులను శనివారం అందజేశారు. చాంద్రాయణగుట్ట సర్కిల్లో డిప్యూటీ కమిషనర్ వి.సురేందర్ మూడు పొదుపు సంఘాల మహిళలకు మంజూరైన రుణం రూ.17లక్షల చెక్కులను పంపి ణీ చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అసరగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుసిడి పిఓ వై.కరుణాకర్, సీసీ రాములు, ఆర్‌పి వనజ, పొదుపు సంఘా ల మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా అత్తాపూర్ సర్కిల్లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ఆరు స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణం రూ.37 లక్షల చెక్కులను ఆ సంఘాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓ కరుణాకర్, సిఓలు, ఆర్‌పిలు, ఎస్‌హెచ్‌జిలు పాల్గొన్నారు.



రాబోయే మహానగర పాలక సంస్థ ఎన్నికలను నేపథ్యంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రోహిత్‌ను కలిసిన కార్యదర్శి ఎస్.ధనరాజ్ మాదిగ

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు : మెట్రో జోన్ చీఫ్ ఇంజనీరు

మెట్రో జోన్ చీఫ్ ఇంజనీరు ఆపరేషన్ భిక్షపతి 33/11 కెవి ఫీడర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

చార్మినార్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త : వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని,వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని టిజిఎస్‌పిటిసిఎల్ మెట్రోజోన్ ఆపరేషన్ చీఫ్ ఇంజనీరు భిక్షపతి అన్నారు.సౌత్ సర్కిల్ ఎస్ఈ శ్రీనివాస్‌తో కలిసి ఆయన శనివారం శివనగర్,కృష్ణానగర్‌కాలనీలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం 95 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి విద్యుత్ ఫీడర్‌ను ప్రారంభించారు. ఏజి కాలనీ, కేశవనగర్, గుమ్మ కొండకాలనీ, హైదర్‌గూడ విలేజ్, అత్తాపూర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే సమయంలో ప్రత్యామ్నాయంగా కొత్త విద్యుత్ ఫీడర్ నుంచివిద్యుత్ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్,డిఈ కన్‌స్ట్రక్షన్ బి.వి.రెడ్డి.డిఈ లైన్స్ నరేందర్ రెడ్డి,మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్,ఏడిఈ కన్‌స్ట్రక్షన్ నరసింహ రెడ్డి,సిబిడి ఏడిఈ అక్బర్,అత్తాపూర్ సత్యనారాయణ గౌడ్,ఏఈలు షకీల్,పర్వతాలు పలువురు పాల్గొన్నారు.

బిజెపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : జైదీప్

నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జైదీప్ పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావ్ ప్రకటించిన నూతన రాష్ట్ర కమిటీలో నార్సింగికి చెందిన జైదీప్‌కు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పదవి వచ్చింది. ఈ సందర్భంగా శనివారం నార్సింగిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావ్ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించారని, రేయింబవళ్లు కష్టపడి బిజెపిని గడప గడపకు తీసుకెళ్లి నా బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. దేశం,ధర్మం కోసం పాటుపడే ఏకైక పార్టీ బిజెపి అని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో పనిచేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించిన విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. నాకు ఈ బాధ్యత వచ్చేందుకు సహకరించిన నాయకులందరికి ప్రత్యేక ధన్యావాదలు తెలుపుతున్నానని జైదీప్ పేర్కొన్నారు.

జిహెచ్ఎంసి సమ్మర్ కోచింగ్ క్యాంప్ షురూ -మే 31వరకు 37రోజుల పాటు నిర్వహణ

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్స్ ఈఏడాది కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 25 (శనివారం) నుండి మే 31 వరకు మొత్తం 37 రోజుల పాటు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నగరవ్యాప్తంగా 752 కేంద్రాలలో 44 క్రీడా విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు నిర్వహించబడుతున్నాయి. 6 నుండి 16 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఈ కార్యక్రమం అందుబాటులో ఉంటుందన్నారు. ఈక్యాంప్‌లో ముఖ్యంగా అథ్లెటిక్స్, ఆత్యా పత్యా, ఆర్చరీ, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, బేస్‌బాల్, బాక్సింగ్, క్రికెట్, చెస్, సైక్లింగ్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హాకీ, హ్యాండ్‌బాల్, జూడో, కరాటే, కబడ్డీ, ఖోఖో, నెట్‌బాల్, రోలర్ స్కేటింగ్, సాఫ్ట్‌బాల్, స్విమ్మింగ్, సెపక్ టక్రా, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, టెన్నికోయిట్, తైక్వాండో, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్ (ఇండియన్, రోమన్), యోగా, త్రోబాల్, కిక్ బాక్సింగ్, ముయ్ థాయ్, స్క్వాయ్ మార్షల్ ఆర్ట్స్, మినీ ఫుట్‌బాల్, క్యారమ్స్.ఈ క్రీడల్లో పాల్గొనాలనుకునే విద్యార్థులు జిహెచ్ఎంసి ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సభ్యత్వాన్ని పొందవచ్చు. అదనంగా, సమ్మర్ కోచింగ్ క్యాంప్స్‌లో భాగంగా మే 5 నుండి మే 11 వరకు జోన్ వారీగా స్పోర్ట్స్ క్విజ్ పోటీలు నిర్వహించబడతాయి. అలాగే మే 18 నుండి మే 23 వరకు 16 క్రీడల్లో క్యాంప్/జోన్ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించనున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
క్ర.సం.1. బిడ్ నం: 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన 04/SE(KZ)/GHMC/TA/2026-2027. తేదీ: 24.04.2026.
పనుల సంఖ్య : పునర్నిర్మాణ పనులు-1. మొత్తం 1 పని: 68.00 మొత్తం సొమ్ము (రూ.లక్షలలో): 68.00. బిడ్స్ స్వీకరణ ప్రారంభ/చివరి తేదీలు: బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 25.04.2026 సా.04.00గం. వద్ద. బిడ్ దాఖలు ముగింపు తేదీ: 28.04.2026 సా.04.00గం. వద్ద. అధికారి చిరునామా, సెల్ నం: SE (KZ), GHMC, ఫోన్ నం: 8790522144. తదుపరి వివరాలు www.eprocurement.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ వద్ద చూడవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (KZ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.
DIPR.NO.1471-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 25.04.2026

మహిళా స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న డీసీ బి.శ్రీనివాస్

హుడాకాంప్లెక్స్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం సరూర్‌నగర్, ఎల్‌బీనగర్ సర్కిళ్ల పరిధిలో గల మహిళా స్వయం సహాయక సంఘాలకు చెక్కులను సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ పంపిణీ చేశారు. రెండు సర్కిళ్ల సరిధిలో గల 30 సంఘాలకు గాను రూ. 1,12,00,000/ (కోటి పన్నెండు లక్షల) చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఎం.విక్రాంత్‌రెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు మేనేజర్ జగదీష్, యుసిడి సి.ఓలు కృష్ణవేణి, సైదులు, సహదేవ్, నర్సింగరావు, వెంకటేష్, రాకేష్‌కుమార్, శోభన, యాకయ్య, టిఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్, ఓబిలు, ఆర్‌పిలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా యుసిడి, యుబిడి విభాగాల అధ్వర్యంలో పార్కుల నిర్వహణపై సరూర్‌నగర్, హయత్‌నగర్, సర్కిళ్ల స్వయం సహాయక సంఘాల మహిళలకు యుబిడి డైరెక్టర్ సునందరెడ్డి శిక్షణ ఇచ్చారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసిపి సుబ్బరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఏసిపి సుబ్బరామిరెడ్డి చిత్రంలో ఇన్‌స్పెక్టర్లు బ్రహ్మ మురారి, కుంభం నరసింహ, ఉపాశంకర్ తదితరులు

మలక్ పేట ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్ పేట ఏసిపి సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని మలక్ పేట పోలీస్ స్టేషన్లో ఖురేసి సమాజం, మత పెద్దలతో డివిజన్ స్థాయి పిస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ సమావేశంలో పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్లు బ్రహ్మ మురారి, కుంభం నరసింహ, ఉపాశంకర్, డిఐ గిరి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దిల్‌షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి బస్సుల రాకపోకలు ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది తదితరులు.

మలక్ పేట, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి బస్సుల రాకపోకలు యధావిధిగా ప్రారంభమయ్యాయి. గత మూడు రోజుల నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టిన సంగతి విధితమే. కాగా రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ నాయకులు జరిపిన చర్చలు సఫలం కావడంతో శనివారం ఉదయం నుంచి దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి బస్సుల రాకపోకలు యధావిధిగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు, సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్‌టి.సమత, ఎంఎఫ్ సక్కుభాయి, గ్యారేజీ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది : ఎమ్మెల్యే బలాల

విద్యార్థులకు పట్టలను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల, చిత్రంలో సైఫుద్దిన్ షఫి తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేటలోని మున్ లిట్ హైస్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే, అన్యువల్ డే వేడుకలకు ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే బలాల పట్టాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అంకితభావం, పట్టుదల, కృషితో తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్దిన్ షఫీ, పాఠశాల ప్రిన్సిపాల్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ హైవేలో రోడ్డు ఆక్రమణలను తొలగించిన అధికారులు



తుర్కయంజాల్ ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ఆదిభట్ల సర్కిల్ పరిధిలో రోడ్డు ఆక్రమణలపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శనివారం ఇంజాపూర్, తుర్కయంజాల్, మన్నెగూడ, బొంగులూరు రింగ్ రోడ్డు వరకు సాగర్ హైవే ప్రధాన రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు, దుకాణాల ముందుకు పొడిగించిన ర్యాంపులు, మెట్లు వంటి అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తూ పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆక్రమణలను గుర్తించి తొలగించినట్లు తెలిపారు. సదారు దుకాణ యజమానులకు ముందుగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో కఠిన చర్యలకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ చర్యలతో రహదారులు విస్తరించి, ట్రాఫిక్ రాకపోకలు సాఫీగా జరుగుతాయన్నారు. రహదారులు మళ్లీ ఆక్రమణలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇకపై కూడా రోడ్డు ఆక్రమణలపై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

క్రీడాకారులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

వనస్థలిపురం. ఏప్రిల్. 25.ప్రభాతవార్త

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం చత్రపతి శివాజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో పిల్లలు మరియు యువతకు క్రీడలు, ఫిట్‌నెస్, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ శిబిరాలు పిల్లలలో శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. పిల్లలలో టాలెంట్ పెంపొందించడం, సెలవుల్లో ఖాళీగా ఉండకుండా సమయాన్ని ఉపయోగకరంగా వినియోగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడం, శారీరక దృఢత్వం పెరగడం, క్రమశిక్షణ మరియు టీమ్‌వర్క్ నేర్చుకోవడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ స్థలాన్ని పార్క్‌గా కాకుండా ప్లేగ్రౌండ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం గాయత్రి భవన్, డి.పి.ఎస్ గ్రౌండ్, వనస్థలిపురం ఫేజ్4, శివాజీ గ్రౌండ్స్ వంటి ఐదు ప్లేగ్రౌండ్స్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉన్న పార్కులు మరియు ప్లేగ్రౌండ్స్ ఇతర ప్రాంతాల్లో లేవని, యువత కోసం దూరదృష్టితో వీటిని అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రదేశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఆనందదాయకమని చెప్పారు. నేటి యువతకు ఆడుకునే ప్రదేశాలు లేకపోవడంతో ప్లేగ్రౌండ్స్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం గతంలో పలు పోటీల్లో పాల్గొన్న పలువురు విద్యార్థి, విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, అధికారులు అశోక్, నాగేందర్, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇతర నాయకులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం : కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

ఉప్పల్‌లో జరిగిన వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ జోన్ ఆధ్వర్యంలో శనివారం వేసవి శిక్షణ శిబిరం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు శనివారం ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, డిప్యూటి కమిషనర్ ఎ. శైలజ, గేమ్స్ ఇన్‌స్పెక్టర్ బి.ఎం. విఘ్నేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహపడుతాయని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత మున్సిపాలిటికి ఉందని తెలిపారు. గేమ్స్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్‌యాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి పరిధిలోని ఉప్పల్ జోన్‌కు చెందిన మొత్తం 5 సర్కిళ్లలో 12 క్రీడలలో, 78 కేంద్రాలలో క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, యోగా, కరాటే, క్రికెట్, క్యారమ్స్, జిమ్నాటిక్స్, కిక్ బ్యాక్సింగ్, రోలర్ స్కేటింగ్, షటిల్, బాక్సింగ్, టెన్నిస్ తదితర పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ క్రీడా నైపుణ్యాలు, శారీరక దారుఢ్యం మరియు క్రీడాస్ఫూర్తిని మెరుగుపరచుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ హరికిషోర్, ఎసిపి నాగిరెడ్డి, డిప్యూటి ఇంజనీర్ వెన్నెలగౌడ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త డివిజన్ల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి

-టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న నాదర్‌గుల్ డివిజన్ కాంగ్రెస్ నేత నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: పునర్వ్యవస్థీకరించిన జిహెచ్ఎంసిలో కొత్తగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటైన మున్సిపల్ డివిజన్ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) ఛైర్మన్, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేత చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ లోని నాదర్‌గుల్ డివిజన్‌కు చెందిన అల్మాస్‌గూడ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి శనివారం టియుఎఫ్ఐడిసి కార్యాలయంలో చల్లాను కలిసారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయనకు వివరించి వాటి పరిష్కారానికి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ ఛైర్మన్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. డివిజన్‌లోని చాలా కాలనీల్లో ఇప్పటికీ రోడ్లు సక్రమంగా లేవనీ, అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయనీ అదే విధంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలు, వాటర్ పైప్‌లైన్ల పూర్తి స్థాయిలో లేవని చల్లాకు వివరించారు. ఈ మేరకు స్పందించిన నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో విలీనమైన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతున్నదని వెల్లడించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్ల సమస్యలపై, అభివృద్ధిపై తాను ఫోకస్ చేస్తానని ఆయన అన్నారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నాదర్‌గుల్‌తో పాటు మిగతా డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన మల్లారెడ్డికి హామీనిచ్చారు. తమ వినతికి సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకుపోతానని హామీనిచ్చిన చల్లా నర్సింహారెడ్డి నవారు మల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి

చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కాలనీవాసుల ఇబ్బందులను గుర్తించి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని మున్సిపల్ కాలనీలో బోర్లు చెడిపోవడంతో కాలనీలో నీళ్ల సమస్య ఉందని కాలనీ అధ్యక్షులు శ్రీహరి, నాయకులు నరేష్ తెలుపడంతో సొంత నిధులతో రెండు రోజుల్లో బోర్లు రిపేర్ చేయించి, శనివారం బటన్ నొక్కి కాలనీలకు నీళ్ల అందేలా చర్యలు చేపట్టారు. దీంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాలనీ అధ్యక్షులు శ్రీహరి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, సీనియర్ నాయకులు పురుషోత్తం, పులి కిరణ్, నరేష్, సాయి, వినోద్‌కుమార్, శివప్రసాద్, అభిషేక్, ప్రమోద్, అజ్జు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



మలేరియా వ్యాధి అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరి, డా.నాగరాజు తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం ఉప్పల్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా.ఉమా గౌరి, పిఒ నాగరాజు, ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శౌశిల్య రాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డా.ఉమాగౌరి మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 25న జరుపుకునే మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నివారణ, నియంత్రణ మరియు నిర్మూలనపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మలేరియా ఒక ప్రాణాంతక సంక్రమణ వ్యాధి అని, ఇది ప్లాస్మోడి యం అనే పరాన్న జీవి వల్ల కలుగుతుందని, ఆడ అనోఫెలి స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండ కుండా చూడాలని, దోమల కాటుకు గురికాకుండా మస్కిటో నెట్స్ ఉపయోగించాలని కోరారు. దోమల నివారణ మందులు, స్ప్రేలు వినియోగించాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాని కోరారు. ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మలేరియాను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

27 నుండి జిల్లెలగూడ వెంకన్న పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు

బ్రహోత్సవాలకు ముస్తాబైన జిల్లెలగూడ శ్రీవారి ఆలయం

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ గ్రామంలో నున్న పురాతన శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 27వ తేదీ నుండి పాంచాహ్నిక బ్రహోత్సవాలు ప్రారంభంకానున్నాయి. స్వామివారు స్వయంభువుగా వెలసిన ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం బ్రహోత్సవాలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సారి జరిగే బ్రహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు కలగుండా ఆలయంలో చలువ పందిర్లు ఏర్పాటు చేయించారు. అదే విధంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మే 3వ తేదీ వరకు బ్రహోత్సవాల్లో భాగంగా ఈ నెల 29వ తేదీ బుధవారం శ్రీవారి తిరు కళ్యాణోత్సవం, మే 1వ తేదీ శుక్రవారం శ్రీవారి రథోత్సవం నిర్వహించనున్నారు. బ్రహోత్సవాల సందర్భంగా 27వ తేదీ నుండి మే 3వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో బ్రహోత్సవాలకు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఇఓ శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

రూ.36లక్షలతో బీరప్పగడ్డలో సిసి రోడ్డు పనులు



బీరప్పగడ్డలో సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : బీరప్పగడ్డలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టామని తెలిపారు. అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పనులను పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈనెల 30 తేదిన తేనె లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహో త్సవం ఉన్న నేపథ్యంలో కమిటీ సభ్యుల అభ్యర్థన మేర కు రోడ్డు పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పను లు చేపట్టామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, గోవు ఆనంద్, శ్యామ్ ,బంటి పాల్గొన్నారు.

సుందరయ్య నగర్ కాలనీలో సిసి రోడ్డు వేయాలి

తుర్కయంజాల్ ఏప్రిల్ 25,ప్రభాతవార్త

జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ కమ్మగూడ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో రోడ్డు నెంబర్ 8లో సిసి రోడ్ వేయాలని డ్రైనేజ్ లైన్ పొడిగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సుందరయ్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8 సీసీ రోడ్డు వేయాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది కమ్మగూడ పరిధిలోని మస్కట్ డైరీ రాజ రంజిత్ కాలనీ సాయి ప్రియ టీచర్స్ కాలనీ కమ్మగూడ వివిధ కాలనీలలో నుంచి వచ్చే మురుగునీరు లక్ష్మీ నగర్ సుందరయ్య కాలనీ దగ్గరలో వదిలేయడం జరిగింది దీనివల్ల సుందరయ్య నగర్ కాలనీవాసులు అనేకమంది విష జ్వరాల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఆ యొక్క మురుగునీరు పైపులైను తొర్రూర్ రోడ్ వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు ఏర్పుల నరసింహ, తుర్క యాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్, మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, పార్టీ శాఖ కార్యదర్శి ఐ కృష్ణ, పార్టీ నాయకులు సత్యం, మాధవరెడ్డి, శంకర్ నాయక్ కే రవి నాయక్ సామెల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పొదువు సంఘాలకు అనుమతి పత్రాలు అందజేస్తున్న అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్ సింగ్, మురళీమోహన్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మలక్ పేట , ముసారాంబాగ్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు సంజయ్ సింగ్, మురళీమోహన్ లు పేర్కొన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యుసిడి విభాగం ద్వారా మలక్ పేట, ముసారాంబాగ్ సర్కిల్స్ పరిధిలోని ఏడు పొదుపు సంఘాలకు వారు బ్యాంక్ అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొక్క పొదుపు సంఘాలకు రూ. 15 లక్షలు ఇవ్వడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ లు కే. నరసింహ, రామకృష్ణ, రవి, అలివేలు, వి ఆర్ కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చిన్న చెరువు సుందరీకరణ చేయాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

హైడ్రా కమిషనర్ రంగనాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రామంతాపూర్ చిన్నచెరువు సుదరీకరణ పనులు వెంటనే చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం హైడ్రా కమిషనర్ రంగనాద్‌ను కలిసి విన్నవించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావుతో కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్‌లో చెరువుల సుందరీకరణ చేయాలని, ప్రజలను ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కోరారు. చెరువుల వద్ద ప్రజలు సాయంకాలం సేదతీరేందుకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. చెరువులవద్ద కట్ట విస్తరణ ,గ్రీనరీ, లైటింగ్ ,బెంచిలు ,పూల మొక్కలు ఏర్పాటు చేసి సుదరీకరణ చేపట్టాలని కోరారు. దీనిపై కమిషనర్ రంగనాథ్ సానుకూలనుగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వరావు పాల్గొన్నారు.

మహంకాళి రామ మందిర్ ఆలయ కమిటి ఎన్నిక

శ్రీ మహంకాళి, రామమందిరం కాలనీ కమిటి నేతలతో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి అధికారులు

ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్‌గా బాబురావు, సభ్యులుగా విపిన్ అగర్వాల్, రఘు సింగమనేని, మల్లాది రమాకాంత్ రెడ్డి, అమర వాణి మేక, పెద్దోళ్ల విజయలక్ష్మి, రామే శ్వరం ధర్మరాజు, ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఈఓ వెంకన్న, సీని యర్ కాంగ్రెస్ నేతలు కంది ఆగి రెడ్డి, బొపన్నపల్లి సుధాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్ , కంది శ్రవణ్ రెడ్డి, గణేష్ నాయక్, రమేష్ నాయక్, మురళి ముదిరాజ్, విను, శాగ శ్రీధర్, గంగ, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం లతా కూచిపూడి నృత్యాలయా డా.మధు లత శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా మూషిక వాహన, వినాయక కౌతం, అన్నమాచార్య కీర్తన, రామదాసు కీర్తన, శృంగార లహరి, అయిగిరినం దిని, భావములోన, రామచం ద్రాయ జనక, స్వాగతం, శివాష్టకం, వాసుదేవ కమలాస న తదితర అంశాలను కళాకారులు శ్రీవర్షిణి, తన్విరెడ్డి, అధ్య, శ్రీవర్ణ, దీత్య, శివమోహిత, శ్రీనిక, కని ష్క, రుద్రాంశ, శ్వేతా, య శ్విత, చిరస్వి ప్రదర్శించి మెప్పించారు.

ఘనంగా ముగిసిన అష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలు

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: గతవారం రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన అష్టలక్ష్మి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం 30వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వారం రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పలు వాహన సేవలతో వందలాదిమంది భక్తుల కోలాహలం మధ్య పూజలు నిర్వహించారు. 13 రకాల వాహనసేవలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను మాడవీధుల్లో నిర్వహించగా భక్తులు ఘన స్వాగతం పలికారు. చివరిరోజు శుక్రవారం చిన్న రథోత్సవం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలలో వేలాది మంది భక్తులు పాల్గొనగా వారికి దేవాలయం నిర్వాహకులు ఫలహారం, భోజనం, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ యాజమాన్యానికి, కార్యకర్తలకు ప్రవచన మండపంలో కమిటీ ద్వారా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు శ్రవణ్‌కుమార్, మ్యాదం సుధాకర్‌గుప్తా, బంధం దామోదర్, దాచేపల్లి శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, చిలుక ఉపేందర్‌రెడ్డి, కొక్కొండ చంద్రశేఖర్, మాలే శ్రీనివాస్‌గుప్తా, సత్యనారాయణ, మాలే శ్రవణ్‌కుమార్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగించాలని వినతి

అధికారులకు వినతి పత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కాలనీ సంఘాల నాయకులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లో గుర్రపు డెక్కతో నిండి డ్రైనేజీ నీటితో కాలుష్య కాసారాలుగా మారిన మీర్‌పేట్ మంత్రాల చెరువు, జిల్లెలగూడ చందన చెరువుతో పాటు మీర్‌పేట్ పెద్ద చెరువు వల్ల కలుగుతున్న దోమల బెడదను నివారించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు డిప్యూటీ కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం వారు బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయానికి వెళ్ళి అక్కడ సానిటేషన్ డిఇఇ అభినయ్ కుమార్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు చెరువుల పరిసర కాలనీల్లో దుర్భర పరిస్థితులు ఉన్నాయనీ ముఖ్యంగా దోమల బెడదతో కాలనీల ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఉదయం, సాయంత్రం ఆహ్లాదం కోసం, వాకింగ్ కోసం వచ్చే వారు సైతం దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్, ఎస్ఎన్ఎస్ఎస్ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ సంఘాలకు చెందిన వేముల సత్యనారాయణ, బళ్లారి శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, పన్నాల తులసీరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, నాగభూషణం, జనార్ధన్, సత్యనారాయణ, రఘు, పట్నాయక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యతోనే పిల్లల అభివృద్ధి సాధ్యం

-విద్యావేత్త డాక్టర్ దాసరి సునీత

నేరెడ్‌మెట్ , ఏప్రిల్ 25,ప్రభాతవార్త : ప్రత్యేక అవసరాలున్న పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక విద్య కీలకమని, వారి సామర్థ్యాలను వెలికితీయడంలో సమగ్ర విద్య విధానం అత్యంత అవసరమని విద్యావేత్త డాక్టర్ దాసరి సునీత పేర్కొన్నారు. హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన పునరావాస విద్యా శిక్షణా శిబిరంలో ఆమె ప్రసంగించారు. ప్రత్యేక పిల్లల పట్ల సమాజం మరింత బాధ్యతాయుత దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రతి పిల్లవాడికి సమాన విద్యావకాశాలు కల్పించడం ద్వారా వారి ప్రతిభను పెంపొందించవచ్చని, ఇందుకు అనుకూల వాతావరణం, అవసరమైన సదుపాయాలు కల్పించడం అత్యంత ముఖ్యమని వివరించారు. పాఠశాలలు, తల్లిదండ్రులు, పునరావాస నిపుణులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రత్యేక విద్యను సాధారణ విద్యతో కలిపి అమలు చేసే విధానం ద్వారా ప్రత్యేక పిల్లలు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఎదగగలరని ఆమె అభిప్రాయ పడ్డారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పునరావాస రంగానికి చెందిన నిపుణులు పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ముగం, శ్రీమతి శైలజ, డాక్టర్ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్లకు పైబడిన ఓటర్ల వివరాలు సేకరించండి : తహసీల్దార్



ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలో ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రస్తుత ఓటరు జాబితాలోని 40 ఏళ్లకు పైబడిన ఓటర్లందరి వివరాలు సేకరించాలని ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ కోరారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ లోని తన కార్యాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ), సూపర్ వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ 362 నుంచి 407 వరకు గల అన్ని ప్రాంతాల్లో ఓటర్ల వివరాల సేకరణ జరగాలని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు అందరూ విధిగా పాల్గొనాలని కోరారు. వివరాలను సమగ్రంగా సేకరించిన అనంతరం నివేదికను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటి తహశీల్దార్ శ్రీపాల్, ఉప్పల్ ఆర్ఐలు ఎం.అశ్విని గౌడ్, ఎ.వీరేంద్ర సాయి, సీనియర్ అసిస్టెంట్ నైదా, సర్వేయర్ వెంకన్న జూనియర్ అసిస్టెంట్ లు ఎం,అనంత రాములు, సాయినాద్ రెడ్డి, అంజిరెడ్డి, పి.వెంకన్న, ఎం,అలివేలు, వనిత, స్వాతి, అటెండర్లు సత్యనారాయణ,సంజీవ తదితరులు పాల్గొన్నారు.